కథ

**ఎమ్మెల్యే సర్వారాయుడుది పాలరాతిభవనం. భవనం ముందు నందనవనాన్ని తలిపించే ఉద్యానవనం. రంగురంగుల క్రోటన్ మొక్కలు. రంగుల సింగారాలనొలకబోస్తూ చిన్న చిన్న పూలమొక్కలు. ఉదయసూర్యుడి లేత కిరణాల్లో తళుకు లీనుతున్న లాన్. చూస్తే చాలు. మనస్సు ఉల్లాసంతో నిండి ఊగిసలాడుతుంది.**

ఎమ్మెల్యేగారు ఇంట్లోనే వున్నారని తెలుసుకుని మరీ వచ్చాడు వసుదేవుడు.

విశాలమైన వరండాలో వరుసగా కుర్చీలు వేశారు. ఒక దాంట్లో భయం భయంగా ఒదిగి కూర్చున్నాడు వసుదేవుడు. మూడు కుర్చీల కవతల నలుగురైదుగురు పల్లె మనుషులు గుసగుసలాడుకుంటున్నారు.


"మనూరు మొత్తాన్నీ అమ్మేసినా, 'అప్ప'మాడీ అంతది కట్టలేము." అన్నారొకరు.

"మనూర్లో ఏముంది, మట్టి, మశానం తప్ప!" చప్పరించాడు అతని ప్రక్కనున్నవాడు.

"అంతా ఈ కాడికే జేరిపోతావుండె! ఆడేం వుంటది?" మూడో అతనన్నాడు.

"ఎమ్మెల్యే అయింతర్వాత పాత ఇల్లు మొత్తం మొత్తం మార్చేయించాడు అప్ప." మొదటి అతనన్నాడు.

"అంతంత జీతం, భత్యం, అనేక ఉచితవసతులు, పై ఆదాయాలు అందుతుంటే మార్పులెందుకు చేయించడు? ఇంద్రభవనాన్ని, నందనవనాన్ని గూడా క్రిందికి దించుకురాగలడు!" అనుకున్నాడు వసుదేవుడు.




# వసుదేవుడు

ద్వారకా

వెధవ మనసు ఉన్న చోట్లో వుండదు. ఎటెటో పోతుంది. వచ్చింది సర్వారాయుడి సాయం కోరేందుకు. దాన్ని వదిలేసి సినిమాల గురించిన ఆలోచనలెందుకు తనకు! తనేం సినిమాలు తియ్యబోతున్నాడా, వాటిలో నటించబోతున్నాడా? తన పని గురించి తనాలోచించుకోక ఇవన్నీ ఎందుకు?

గుర్రం కళ్లు రెండూ రెండువైపులకు చూస్తాయట. అందుకే గంతలు. మనసు గూడా గుర్రంలాంటిదేనట. దీనికళ్లకు గూడా గంతలు కడితే ఇక మనిషికి, మాకుకు తేడా యేముంటుంది?

బయట ఎండ ఎక్కువవుతున్నది. ఇక్కడినుండి ఇల్లు చేరాలంటే కనీసం మూడు కిలోమీటర్లు చచ్చినట్లు నడవాలి. ఆటోలో ఎక్కిదిగినా పదిహేను ఇవ్వాల్సిందేనంటాడు. అతగాడితో పేచీ పెట్టుకుంటే యూనియనుంది. తన్నిపోతాడు. సౌకర్యాలు కోరే శక్తిలేదు. దేవుడిచ్చిన కాళ్లను నమ్ముకోవాల్సిందే.


మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఎ.సి. కార్లున్నాయి. అద్భుతమైన భవనాలున్నాయి. ఇతర సౌకర్యాలెన్నో వున్నాయి. ప్రత్యేకమైన మనుషులుగా చలామణి అవుతున్నారు. కనుసైగలతో పరుగులమీద పన్లు చేసే నౌకర్లున్నారు.


వాటన్నిటికీ మూలంలో వున్న తన కాళ్లకు సరయిన చెప్పులుగూడా లేవు. తనకొడుకే తన మాట వినడు. రిటైరయింతరువాత అర్ధాంగి గూడా తన గురించి పట్టించుకోవడం లేదు.

కొడుక్కి ఉద్యోగం ఇప్పించమని ప్రాధేయపడేందుకు తాను రావడమేంది! వాడేవచ్చి అడగొచ్చును గదా? "ఏదన్నా ప్రయత్నం చెయ్యరా నాయనా!" అని బ్రతిమాలితే తిరగబడుతున్నాడు.

"ఇంత చదువు చదివి వాడి ముందు ప్రాధేయపడ్డమేంది! ప్రతిభను చంపుతున్న హంతకుడు... అసలు నువ్వు ఎస్.సి. గానో, ఎస్.టి.గానో, కనీసం బి.సి.గానో ఎందుకు పుట్టలేదు?" అంటూ దబాయిస్తున్నాడు. వాడి ప్రతిభ పొడుగాను - పుట్టడం, చావడం మన చేతుల్లో లేవని వాడికి తెలీదు!

"నువ్వు చెబుతున్నవాళ్లు మాత్రం బాగున్నారుట్రా! నోరుగల వాళ్లు వాళ్లపేరు చెబుతూ నాయకులవుతున్నారు. చందాలు వసూలు చేస్తున్నారు. పేపర్లలో పెద్దక్షరాల్లో పేర్లు చూచుకుంటున్నారు. ఓటుజీవులు రాజకీయ నాయకుల్ని, లంచజీవులు అధికారుల్ని గడగడలాడిస్తున్నారు. పబ్బం గడుపుకుంటున్నారు. దేశ ప్రజలందరూ నువ్వు చెప్పిన కులాలవాళ్లే అయినా వుండేది ఒక్క ప్రధానమంత్రి పదవే. రాష్ట్రానికి వుండేదీ ఒక ముఖ్యమంత్రే. జిల్లాకుండేది ఒక్క కలెక్టరే. అందరూ ప్రధానులో, ముఖ్యమంత్రులో, జిల్లా కలెక్టర్లో కాలేరు గదా! వాళ్ల పేరు మీద అందలమెక్కిన పెద్దమనిషి ఒ.సి. గానో, అంతకుమించిన ఫ్యూడలిస్టుగానో వెలగుతున్నాడు. పాత బాటలోనే నడుస్తున్నాడు. ప్రారంభంలో కమ్యూనిస్టులుగా వున్నవాళ్లు ఎందరు కాపిటలిస్టులుగా మారలేదు? ప్రతిభలు, రిజర్వేషన్లు అన్నీ పదవులు పొందేందుకు, నిలుపుకునేందుకు, ప్రాపకాలు పెంచుకునేందుకు ఉపయోగపడుతున్న సాధనాలురా!" అంటే వినిపించుకోడు, అర్థం చేసుకోడు. వాడితో పెద్ద అవస్థయిపోయింది.





కాలేజీ చదువు ప్రేమించడానికి సరిపోతుందనుకున్నాడు. కాలేజీలో తన జూనియర్ను ప్రేమించి పెళ్లిచేసుకున్నాడు. 'ఇదేందిరా?' అంటే 'నా జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, స్వాతంత్ర్యం నాకు మాత్రమే వున్నాయి. మీరు జోక్యం చేసుకోవద్దు' అంటూ సినిమా డైలాగులు కొట్టాడు. కాదంటే 'అమర ప్రేమికుల జంట' అంటూ పేపర్లో కెక్కుతారేమోననే భయంతో తను, తన భార్య నోరు నొక్కుకున్నారు.

ఆ వచ్చిన పిల్లయినా ఒద్దికగా సంసారం చెయ్యడం నేర్చుకోలేదు. సినిమాలు, పత్రికల్లో రాసే అందానికి చిట్కాలు మాత్రమే ఆవిడ లోకం.

రోజుకు మూడుసార్లు స్నానం. చన్నీళ్లు పనికిరావు. నెలకు మూడు గ్యాసు సిలిండర్లు ఖాళీ అవుతున్నాయి. ఖాళీ సిలిండరు స్థానంలోకి నిండు సిలిండర్ను ఆవిడ బలవంతంగా లాక్కుపోతూవుంటే, బలివ్వడానికి మెడకు తాడుగట్టి లాక్కుపోతున్న మేకపోతు, వసుదేవుడి కళ్లక్కడుతుంది. అదేమంటే "హాయిగా ముప్పూటలా స్నానంజేసే స్వతంత్ర్యంగూడా ఈ కొంపలో లే"దంటూ రుసరుసలాడుతుంది.


## వలేసి పట్టింది

సొంత చిత్రం 'చల్తే చల్తే' నుంచి ఐశ్వర్యారాయ్‌ను బయటికి పంపించి రాణీముఖర్జీని తీసుకున్నాడు శారూఖ్ ఖాన్. బాధ కలగాల్సింది జూహీకైతే, బాధ పడేంది కాజోల్. ఖాన్ గారికి జూహీ తరువాత పెట్ నటి ఎవరైనా వుంటే తనేనని అనుకునేది కాజోల్. ఇప్పుడు తను కాదని తెలిసి గుండె బద్దలైనంత పనైంది పాపం! పైగా ఎప్పుడు శారూఖ్‌తో కలవాలని చూసినా రాణి గోడలా అడ్డం పడుతున్నదట. తన ప్రొడక్షన్ కంపెనీలో హెల్పర్ కావాలి కనుక రాణిని తీసుకున్నాట్ట శారూఖ్. అసలు కథేమిటో తన కర్థమైందంటూంది కాజోల్.

ఫేసు ప్యాకులు, పౌడర్లు, సబ్బులు, వారం వారం ప్రేమైకజీవుల సినిమాలు. చచ్చే చావవుతున్నది డబ్బందించలేక.

తనేమన్నా లక్షలు దోచుకున్నాడా దోచిపెట్టేందుకు!

ఆర్నెల్లు సాముగరిడీలు నేర్చుకొని, మూలనున్న ముసలమ్మ మీద విరుచుకు పడ్డాడట వస్తాదొకడు! ఆర్థికమంత్రిగారు తమ



## సమయానికి ముందే ప్రసవం ప్రమాదం!

సాధారణంగా పిల్లలు తొమ్మిది నెలలూ నిండాకే పుడతారు. ఇటీవల ఏడుఎనిమిది నెలలకు పుట్టే పిల్లలు ఎక్కువయ్యారు. అలా పుట్టడం వల్ల శారీరకమానసికవికాసాలు తక్కువవుతాయి. పైగా సమయానికన్నా ముందు అయ్యే ప్రసవంలో తల్లికి హాని జరగొచ్చు. అందుకని గర్భిణులు, డాక్టర్లు సమయాని కన్నా ముందే ప్రసవం అవటాన్ని నిరోధించే మార్గాలు చూడాలంటున్నారు పరిశోధకులు. చివరి మూడు నెలల్లోనూ జాగ్రత్తగా వుంటూ, అనవసరంగా శ్రమ పడకూడదంటున్నారు. తరచూ పరీక్షలు చేయించుకుంటూ, ఏ కాస్త ఇబ్బంది కలిగినా వైద్యుల దగ్గరికి వెళ్లాలి. తగిన జాగ్రత్తలు తీసుకుంటేనే ఆరోగ్యంగా వుండే ముద్దులు మూట గట్టే శిశుజననం అవుతుంది.

పరిపాలనానుభవాన్నంతటినీ ఉపయోగించి రిటైర్డు ఉద్యోగులకు డి.ఏ.లు రాకుండా చేస్తున్నాడు. అదేమంటే పొదుపుచర్య అంటున్నారు. అదీ రాష్ట్ర క్షేమం కోసమేనట! ముసలి, ముతక జనం డి.ఏ.లు లేకపోయినా బ్రతగ్గలరుగాని సర్వారాయుడులాంటి ఎమ్మెల్యేలు, అధిక అలవెన్సులు, జీతాలు లేకపోతే పరమపదం చేరుకుంటారట. కాబట్టి వారి మీద జాలి, దయ.

డి.ఏ. కటింగులో జనాభా నియంత్రణ సిద్ధాంతం వుందో ఏమో! మంత్రిగారికి, ఆయన కాబినెట్ సహచరులకే తెలియాలి.

ఇంట్లో వాళ్ల బాధ్యతా రాహిత్యానికి ఒళ్లు మండుతుంది వసుదేవుడికి. వాళ్లను అదుపులో వుంచేందుకు శరీరంలో శక్తి లేదు. ప్రభుత్వం మెడలు వంచేందుకు సంఘబలం లేదు. దిక్కుతోచని స్థితి.

వరండాలో కుర్చీలోంచి లేచి హాల్లోకి చూచాడు వసుదేవుడు.

సర్వారాయుడుగారు మెత్తని సోఫాలో, సోయగంగా, కాలుమీద కాలేసుకొని సిగరెట్టు కాలుస్తున్నారు. ఆయనకేం మహాపురుషుడు.

పొగిడి, పొగిడి హంగుదార్లు, ఎగిరిపడి, ఎగిరిపడి సర్వారాయుడు, కొద్దిగా అలసిపోయినట్లున్నారు.

ఆలశించిన ఆశాభంగము, మంచి తరుణము మించిపోవును, స్మరించుకుంటూ, జోడించిన చేతులతో హాల్లోకి నడిచాడు వసుదేవుడు.

కట్టలు తెంచుకుంటున్న ఆశావేశంతో సర్వారాయుడు కాళ్లమీద పడిపోయాడు వసుదేవుడు.

ఈ హఠాత్ సంఘటనకు బెదిరిపోయారు హంగుదార్లు, సర్వారాయుడు.

"ఎవడు వీడు? తీవ్రవాదా? నక్సలైటా? టెర్రరిస్టా?" ఎవడు, ఎవడంటూ తత్తరపడ్డారందరూ.

"సెక్యూరిటీ గార్డులు ఎక్కడ చచ్చారయ్యా? ఎవడ్ని బడితేవాణ్ణి లోపలికి రానివ్వడమేనా?" ఆగ్రహంతో పైకి లేవబోయాడు సర్వారాయుడు. కాళ్లు చుట్టేశాడు వసుదేవుడు.

"వయసుడిగినవాణ్ణి, చేతులు, కాళ్లు తప్ప మరే ఆయుధాలు లేని వాణ్ణి! నావల్ల అపాయం లేదు మహా ప్రభో! మీరు గట్టిగా కాలు విదిలిస్తే గోడకు కొట్టుకుంటాను" బోరుమన్నాడు వసుదేవుడు.

కొద్దిగా ప్రాణం కుదుటపడింది సర్వారాయుడుకు. "అయినా కాళ్లమీద పడ్డావెందుకు? కదలకుండా పట్టుకుంటావెందుకు" అన్నాడు.

"మీరు అభయమిచ్చిందాకా మీ పాదాలు వదలను" మరింత గట్టిగా పట్టుకున్నాడు వసుదేవుడు.

యుగాలు మారాయి, మనుషులు మారారు. పరిస్థితులు మాత్రం మారలేదు. ద్వాపరయుగంలో గయ మహారాజు, అర్జునుడి కాళ్లు, ఇంతగట్టిగానే పట్టుకుని వుంటాడు. గయుడూ రాజే, ప్రజలే ప్రభువుల కాలంలో వసుదేవుడూ ప్రభువే.

"ముందు కాళ్లు వదులు. ఏం కావాలో చెప్పు" అన్నాడు సర్వారాయుడు.

"మీరు అభయమిస్తే గాని వదలను." వసుదేవుడు.

"ఏం కావాలో చెప్పమన్నాను గదా!" సర్వారాయుడు.

"నా కొడుక్కి ఉద్యోగం కావాలి. మీరిప్పించాలి" వసుదేవుడు.

"కుందేలు కొమ్మును ఇమ్మంటున్నావు గదయ్యా! ప్రభుత్వంలో ఉద్యోగాలెక్కడున్నాయి? ఉన్న వాళ్లనే పీకేస్తున్నారు. పేపర్లు చదవ్వా?" సర్వారాయుడు.

"గవర్నమెంటనే ఏమీ లేదు. ప్రైవేటయినా ఫరవాలేదు." వసుదేవుడు.

కాళ్లమీద పడి ఒక మనిషి ప్రాధేయపడుతున్నందుకు సర్వారాయుడిలోని పెత్తందారుకు సంతోషంగానే వుంది. కాని ఇతగాడు వదలకుండా పట్టుకున్నాడు!

"ప్రయివేటు లాభం లేదయ్యా. వనిజాస్తి. ఆదాయం తక్కువ." సర్వారాయుడు.

"వాడు నా గుండెలమీద కుంపటిలా తయారయినాడు. ఏదో ఒక పనిమీద వాడు ఇంట్లోంచి బయటపడితే చాలు" వసుదేవుడు.

హంగుదార్లు పగలబడి నవ్వారు.

"ఇంతకూ మీ వూరేది?" సర్వారాయుడు.

"మీ వూరే. మీ స్వంత నియోజకవర్గమే. రిటైర్డు టీచర్ని. మొన్న ఎన్నికల్లో మా ఓట్లన్నీ మీకే వేశాము. మా వీధిలో అందరికీ చెప్పి మీకే వేయించాను. మీరు దయతలచాలి." వసుదేవుడు.

"ఏదో చూద్దాంలే. పైకిలే. ఇంతకూ నీ పేరేంటి?" సర్వారాయుడు.

"వసుదేవుడు సార్! ఓటర్ల లిస్టులో గూడా అట్లాగే వుంది. గత్యంతరం లేక మీ కాళ్లు పట్టుకున్నాను... నిజంగా నేను వసుదేవుడినే నప్పా!" వసుదేవుడు. ■